News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in
CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in
సంపుటి : 03 | సంచిక :179 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 13, 2025 | CK NEWS | పేజీలు : 08
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# రాష్ట్రంలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు..

## అధికారులకు సెలవులు రద్దు

- మూడు రోజులు అలర్ట్‌గా ఉండాలి
- అతి భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోండి: సీఎం రేవంత్
- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- ఎక్కువ ప్రభావిత జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించండి
- కేంద్రంతో మాట్లాడి ఆర్మీ, హెలికాప్టర్లను సిద్ధం చేసుకోవాలి.. ప్రాణ, ఆస్తి నష్టంవాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు ఆదేశాలు
- అతి భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి: సీఎం రేవంత్

రాష్ట్రంలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐటీ కంపెనీల ఉద్యోగులకు వీలైతే వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించాలని, అప్పుడు రోడ్లపై రద్దీ తగ్గుతుందని సూచించారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించే విషయాన్ని కూడా పరిశీలించాలని విద్యా శాఖ అధికారులకు చెప్పారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. "అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేసుకుని విధులకు హాజరుకావాలి. క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలి. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలి. హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో తీసుకురావాలి. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లొద్దు. క్లౌడ్ బరస్ట్ జరిగినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. నిరుడు ఖమ్మంలో భారీ వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇలా రిపీట్ కాకుండా చూడాలి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారి కోసం పున రావాస శిబిరాలు ఏర్పాటు చేయాలి. అవసరమైన ఆహారం, మందులు అందుబాటులో ఉంచాలి"అని కలెక్టర్లకు సీఎం రేవంత్ సూచించారు. భారీ వర్షాలు కురిసే జిల్లాలకు స్టేట్ డిజాస్టర్ మేనేజ్?మెంట్ టీమ్?లను తరలించాలన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించే బాధ్యత ఐ అండ్ పీఆర్ దే అని తెలిపారు.

**మూడు కమిషనరేట్ల పోలీసులు సమన్వయంతో పని చేయాలి**

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ అన్నారు. "వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రించాలి. లా అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పని చేయాలి. మూసీ నది పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలి. ఫిజికల్ పోలీసింగ్ పెంచాలి. ఉన్నతాధికారులందరూ ఫీల్డ్?లోనే ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుండాలి. పాత బిల్డింగ్?లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలి. ఎమర్జెన్సీ కాల్స్?కు రెస్పాండ్ కావాలి. సమస్యను వెంటనే పరిష్కరించాలి. వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలి. మందులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలి. కోఆర్డినేషన్ కోసం చీఫ్ సెక్రటరీ, డీజీపీ, కమిషనర్లు

వివరాలు 2లో..

## ఇందిరమ్మ ఫ్రీ ఇసుకకు ఫారెస్ట్, వీడీసీల బ్రేక్

### ఇండ్ల నిర్మాణాలకు తీవ్ర ఆటంకాలు

### కవ్వాల్ అభయారణ్యం పేరిట ఇసుక తవ్వకాలు, తరలింపునకు అడ్డంకులు

### జిల్లాలో 21 ఇసుక రీచ్ ల గుర్తింపు

### మండలాల వారీగా ఇసుక కోటా కేటాయింపులు

### రవాణాకు తహసీల్దార్ అనుమతి తప్పనిసరి



బిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఓవైపు అటవీశాఖ అధికారులు, మరోవైపు ఆయా గ్రామాల వీడీసీలు పరోక్షంగా అడ్డు తగులుతున్నారు. కవ్వాల్ అభయారణ్యం పరిధి పేరిట అటవీ శాఖ ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాలకు ఆయా వాగుల నుంచి ఇసుకను తరలించకుండా అడ్డుకుంటోంది. నిర్మల్? జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. మొత్తం 8474 ఇండ్లు మంజూరవగా ఇప్పటివరకు 4878 ఇండ్లకు లబ్ధిదారులు ముగ్గుపోసుకున్నారు. 420 ఇండ్లు బేస్‌మెంట్

వివరాలు 2లో..

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్




ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఈ నెల 8న తనపై అసత్య వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. 'సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారం, దురుద్దేశ పూరితమైనవి. కేంద్ర మంత్రిగా తన హోదాను దుర్వినియోగం చేస్తూ ప్రజల్లో కేటీఆర్ ప్రతిష్ఠను

వివరాలు 2లో..

## ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్ స్టేడియానికి తరలింపు..

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు




- గోషామహల్‌లో కొత్త భవనం నిర్మించి ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేసిన పిటిషనర్
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిని గోషామహల్ స్టేడియానికి తరలించే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని

వివరాలు 2లో..

## 'ఖజానా'ను కొల్లగొట్టాలని..

## పట్టపగలే తుపాకులతో దోపిడీ దొంగల బీభత్సం

- చందానగర్ ఖజానా జ్యువెలర్స్‌లోకి చొరబడ్డ ఆరుగురు దుండగులు
- లాకర్ తాళం లేదన్న సిబ్బంది కాలిపై కాల్పులు
- తాళం మరిచిపోవడంతో అప్పటికే ఇంటికెళ్లిన మేనేజర్
- చివరికి 10 కిలోల వెండి, 1గ్రామ్ గోల్డ్ ఆభరణాలతో పరారీ




హైదరాబాద్‌లోని చందానగర్ ఖజానా జ్యుయెలర్స్‌లోకి పట్టపగలు తుపాకులతో చొరబడిన దుండగులు 10 నిమిషాలపాటు బీభత్సం సృష్టించారు. సిబ్బందిలో ఒకరిపై కాల్పులు జరిపి వెండి వస్తువులు, 1గ్రామ్ గోల్డ్ ఆభరణాలు తీసుకొని పరారయ్యారు. బంగారం లాకర్ తాళాన్ని మేనేజర్

వివరాలు 2లో..

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది

- పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్
- భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు
- ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్



నేడు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ జరిగింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందులలో ఈసారి జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని తెలిపారు. దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వ్యాఖ్యానించారు.ఒత 30 సంవత్సరాలుగా

వివరాలు 2లో..

## పార్టీలోకి ఆహ్వానించినప్పుడు తెలియదా అన్నదమ్ములమని..?



'నన్ను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు, ఎంపీ ఎన్నికల్లో హామీ ఇచ్చినప్పుడు తెలియదా ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని..? మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడేమో సమీకరణాలు కుదరడం లేదంటున్నారు. ఎందుకు కుదరడం లేదు.. ఎవరు అడ్డుపడుతున్నారు? అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. నల్గొండ జిల్లా మునుగోడు మండలం ఎల్లగూడెంలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

- కార్నీ ప్రభుత్వానికి కన్జర్వేటివ్ పార్టీ లేఖ
- ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తోందని లేఖ
- నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని ఆందోళన

వివరాలు 2లో..



# రాష్ట్రంలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు..

- మొదటి పేజి తరువాయి

ఒక గ్రూప్ క్రియేట్ చేసుకోవాలి. గ్రూప్?లో డిస్కస్ చేసి ఆదేశాలివ్వాలి. మంత్రులు అందుబాటులో ఉంటారు. ట్రాఫిక్, మూసీ నాలాల సమస్యలను పర్యవేక్షిస్తారు"అని సీఎం రేవంత్ తెలిపారు.

**విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు**

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించాలని సీఎస్?ను సీఎం రేవంత్ ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ఆర్మీ, హెలికాప్టర్ల హెల్ప్ తీసుకోవడానికి సిద్ధంగా ఉండాల న్నారు. "పశు సంపద నష్టపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులకు పరిహారం అందేలా చూసే బాధ్యత పశుసంవర్ధక శాఖ అధికారులదే. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలి. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవా లి. ఇరిగేషన్ శాఖ అధికారులు.. వాటర్ లెవల్స్‌ను మానిటర్ చేస్తూ గేట్లు లిఫ్ట్ చేయాలి"అని రేవంత్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్?లో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఫ్రీ ఇసుకకు ఫారెస్ట్, వీడీసీల బ్రేక్

లెవల్, మరో 61 ఇల్లు గోడల లెవల్?లో మాత్రమే ఉన్నాయి. కేవలం 10 ఇండ్లు మాత్రమే స్లాబ్ లెవల్?లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను వాగుల నుంచి తీసుకొచ్చేందుకు వీడీసీలు అడ్డుతగులుతున్నారు.

**వాగుల్లో తవ్వకాలకు అనుమతులు**

జిల్లాలోని పలు వాగుల్లోని ఇసుక రీచ్?ల్లో తవ్వకాలకు అధికారులు అనుమతులు జారీ చేశారు. మైనింగ్ ఏడీ, తోపాటు గ్రౌండ్ వాటర్ డిపార్ట్?మెంట్ ఏడీలు ఉమ్మడిగా వాగుల్లో సర్వే చేసి ఎంపిక చేసిన వాగుల్లో ఇసుక తవ్వకాలకు అనుమతించారు. మొత్తం 21 ఇసుక రీచ్?లను గుర్తించారు. జిల్లాలో మొత్తం 8474 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా.. వీటి కోసం 2 లక్షల 275 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని హౌసింగ్ అధికారులు నిర్ధారించారు.

అయితే వాగుల్లో ఇంతమొత్తంలో ఇసుక నిల్వలు లేవని, సగం మాత్రమే లభ్యత ఉన్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించించి దానికనుగుణంగానే అనుమతులిచ్చారు. తహసీల్దార్? అనుమతితో వాగుల్లోనుంచి ఇసుకను తీసుకెళ్లాలి. భైంసా రూరల్ మండలంతో పాటు భైంసా మున్సిపాలిటీ, బాసర, కుభీర్, కుంటాల, లోకేశ్వరం, ముథోల్, తానూర్, నర్సాపూర్ జి, దిలావర్?పూర్ మండలాలకు సాత్గావ్, మన్మథ్, ముత్కపల్లి, పుష్పూర్ గ్రామాల పరివాహకంలోని సుద్ద వాగు నుంచి ఇసుక తరలించాలని నిర్ణయించారు. నిర్మల్ రూరల్ మండలం, నిర్మల్ మున్సిపాలిటీతోపాటు సారంగాపూర్, సోన్ మండలాలకు వెంగాపేట్, బీరవెల్లి, ఆలూర్ గ్రామాల్లో ప్రవహించే స్వర్ణ నది వాగు నుంచి లక్ష్మణచాంద, మామడ, ఖానాపూర్ మున్సిపాలిటీలకు నిర్వచింతల వద్ద ఉన్న చిక్మన్ వాగు నుంచి పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాలకు సమీప గోదావరి నది నుంచి ఇసుకను తరలించేందుకు అనుమతించారు.

**ఇసుక తరలింపునకు ఆటంకాలు**

ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి, కడెం మండలాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల కోసం మొత్తం 36,650 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉన్నట్లు అధికారులు గతంలో గుర్తించారు. బెల్లాల్, చిట్యాల, కడెం, ఎర్వచింతల, చిక్మన్ వాగుల నుంచి ఈ ఇసుకను తరలించాలని భావించారు.

అయితే ఈ వాగుల్లో మాత్రం 18,417 క్యూబిక్ మీటర్ల ఇసుక మాత్రమే తవ్వకాలకు అందుబాటులో ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించి దానికి అనుగుణంగా అనుమతించారు. అయితే ఈ వాగులన్నీ కవ్వాల్ అభయారణ్యం పరిధిలో ఉండడంతో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. తరలింపునకు ఆటంకాలు కలిగిస్తున్నారు. దీంతో తప్పనిపరిస్థితుల్లో కొంతమంది లబ్ధిదారులు ఇసుకను ప్రైవేట్?లో కొంటుండడంతో వారిపై ఆర్థిక భారం పడుతోంది.

**వీడీసీలకు మింగుడుపడడంలేదు**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఫ్రీగా వాగుల నుంచి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం అనుమతించడం వీడీసీలకు మింగుడు పడడంలేదు. ఇప్పటికే చాలా గ్రామాల్లో వీడీసీలు తమ పరిధిలోని వాగుల్లోని ఇసుక రీచ్?లకు అనధికారికంగా రూ.లక్షల్లో టెండర్లు నిర్వహించి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాయి. దీంతో ఇందిరమ్మ లబ్ధిదారు లకు తమ పరిధిలోని వాగుల నుంచి ఇసుకను ఇవ్వకుండా అడ్డుకుంటున్నాయి. సారంగాపూర్ మండలంలోని ఓ గ్రామంలో స్వర్ణ వాగు ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకునేందుకు అక్కడి వీడీసీ అడ్డుకుం టుండడం వివాదాస్పదమవుతోంది. అధికా రులు ఇప్పటివరకు చర్యలు తీసుకోక పోవ డంతో ఇప్పటికీ తవ్వకాలు జరగడం లేదు.

**ఇసుక తరలింపునకు అనుమతులు లేవు**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అటవీ ప్రాంతాల నుంచి ఇసుక తవ్వకాలు, తరలింపునకు ఎలాంటి అనుమతులు జారీ కాలేదు.

అటవీ భూభాగం నుంచి ఇసుకను ఇవ్వాలని ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు రాలేదు. కవ్వాల్ టైగర్ జోన్ నుంచి గానీ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి గాని ఇసుకను తరలించడంపై నిషేధం ఉంది.కిరణ్ కుమార్, ఎఫ్ఆర్వో, ఖానాపూర్, నిర్మల్ జిల్లా

# 'ఖజానా'ను కొల్లగొట్టాలని.. పట్టపగలే తుపాకులతో దోపిడీ దొంగల బీభత్సం

- మొదటి పేజి తరువాయి

ఇంటి దగ్గర మరిచిపోవడంతో భారీ చోరీ తప్పింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. చందానగర్‌లోని గంగారం జాతీయ రహదారిలో ఉన్న ఖజానా జ్యుయెలర్స్ దుకాణాన్ని మంగళవారం ఉదయం 10 గంటలకు సిబ్బంది తెరిచారు. 10.30కు రోజువారీ విధులు, ఇతర అంశాలపై స్టోర్ డిప్యూటీ మేనేజర్ సతీశ్ సిబ్బందితో గ్రౌండ్‌ఫ్లోర్‌లో సమావేశమయ్యారు. అనంతరం మేనేజర్ అంజిరెడ్డి.. సెక్యూరిటీ గార్డు సమక్షంలో మొదటి అంతస్తులోని లాకర్ తెరిచి బంగారం, విలువైన ఆభరణాలు సిబ్బందికి ఇస్తే డిస్‌ప్లేలో పెట్టాల్సి ఉంది. ఈ మేరకు ప్రధాన గేటు దగ్గర ఉండే సెక్యూరిటీ గార్డు శ్రీను మొదటి అంతస్తులోకి వెళ్లాడు. అయితే మేనేజర్ లాకర్ తాళం మరిచిపోవడంతో తీసుకొస్తానని ఇంటికెళ్లాడు. అప్పటికే దుకాణం బయట తచ్చాడుతున్న ఓ దుండగుడు భద్రతా సిబ్బంది పైకి వెళ్లడాన్ని గమనించి లోపలికి చొరబడ్డాడు. తరువాత వరుసగా మరో ఐదుగురు మాస్కులు, టోపీలు, హెల్మెట్లు ధరించి వచ్చారు. వారిలో ముగ్గురి దగ్గర తుపాకులున్నాయి. ప్రధాన ద్వారం సమీపంలోని సిబ్బంది ప్రశ్నించేలోపే ఒకతను అతడి తలపై తుపాకీ గురి పెట్టి లాకర్ చూపించాలంటూ బెదిరించాడు. బిల్ కౌంటర్ దగ్గరున్న వ్యక్తిని, బంగారం నాణ్యత నిర్ధారించే వ్యక్తిని కొట్టారు. మేనేజర్ లేడని చెప్పగా.. ఒక రౌండు గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ సమయంలో స్టోర్‌లో మొత్తం 34 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు.

**లాకర్ తెరిచే అవకాశం లేక..**

డిప్యూటీ మేనేజర్ సతీశ్‌కు తుపాకీ గురిపెట్టి లాకర్ తాళమివ్వకుంటే చంపేస్తామని బెదిరిస్తూ నిందితుల్లో ఒకడు మొదటి అంతస్తులోకి తీసుకెళ్లాడు. తాళం తెచ్చేందుకు మేనేజర్ బయటికెళ్లాడని చెప్పగా.. కోపంతో అతని కాలిపై కాల్పులు జరిపాడు. దీంతో సిబ్బంది కేకలు పెడుతూ తలో మూలకు వెళ్లి దాక్కున్నారు. అనంతరం దొంగలు డిస్‌ప్లే అద్దాలు ధ్వంసం చేసి 10 కిలోల వెండి, పలు 1గ్రామ్ గోల్డ్ ఆభరణాలతో పరారయ్యారు. ఈ తతంగం మొత్తం 10 నిమిషాల్లో జరిగింది. తరువాత సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి, మాదాపూర్ డీసీపీ వినయ్, ఏసీపీ శ్రీనివాస్, చందానగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం రెండు ఖాళీ షెల్స్ స్వాధీనం చేసుకుంది. గాయపడ్డ సతీశ్‌ను ఆసుపత్రికి తరలించారు. దుండగులు వాహనాలపై పటాన్‌చెరు మీదుగా ఇంద్రేశం, జిన్నారం, బొంతపల్లి గ్రామాల నుంచి మేడ్చల్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. వారంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారని ప్రాథమికంగా నిర్ధారించారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఏపీ తదితర రాష్ట్రాల పోలీసుల్ని అప్రమత్తం చేశారు. 'ఈ దోపిడీలో ఏడుగురి పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నాం. ఆరుగురు దుకాణంలోకి వెళ్లగా.. ఒకరు బయట ఉండి గమనిస్తున్నట్లు తెలుస్తోంది. 10 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తున్నాం' అని కమిషనర్ అవినాశ్ మహంతి తెలిపారు.

**కాల్పుల్లో గాయపడిన సతీశ్**

**మేనేజర్ మరుపు.. మంచే చేసింది**

ఈ దోపిడీ వ్యవహారంలో మేనేజర్ అంజిరెడ్డి మరుపు మంచే చేసింది. దుకాణంలోని లాకర్‌లో దాదాపు 100 కేజీల ఆభరణాలు, రూ.కోట్ల విలువైన వజ్రాలు ఉన్నాయని అంచనా. అంజిరెడ్డి లాకర్ తాళం

మరిచిపోవడంతో నిజాంపేటలోని తన నివాసానికి వెళ్లాడు. ఈలోగా దుండగులు ప్రవేశించి దోపిడీకి పాల్పడ్డారు. అయితే దాదాపు 300 కిలోల వెండి వస్తువులు బయట ఉండగా.. అందులో కోటింగ్ ఉన్న వెండి వస్తువులను బంగారంగా భావించి దుండగులు ఎత్తుకెళ్లారు.

## ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్ స్టేడియానికి తరలింపు..

- మొదటి పేజి తరువాయి

ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో నూతన భవనం నిర్మించి ఉస్మానియా ఆసుపత్రిని అక్కడకి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆసుపత్రికి బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, ఇది పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆసుపత్రి నిర్మాణం సరికాదని పేర్కొన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికి ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని ఆయన అన్నారు.ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారు? ఇంకా ఎంత ఖాళీ స్థలం ఉంది? వంటి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరగా, అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది.

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

కెనడాలో బిష్ణోయ్ గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు.రాజకీయ, మతపరమైన, సైద్ధాంతిక కారణాలతో ఈ గ్యాంగ్ అనేక సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని, ఈ అంశాలన్నీ వారిని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చడానికి తగిన కారణలని లేఖలో పేర్కొన్నారు. తద్వారా వీరి కార్యకలాపాలను అణిచివేసేందుకు భద్రతా సంస్థలకు అవకాశం ఉంటుందని తెలిపారు.బిష్ణోయ్ గ్యాంగ్ కార్యకలాపాలపై పలువురు కెనడా రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. బ్రాంప్టన్ మేయర్ పాట్రిక్ బ్రౌన్ సహా నలుగురు కెనడియన్ నేతలు గతంలో ఇలాంటి విజ్ఞప్తులు చేశారని తెలిపారు. బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబే, అల్బెర్టా ప్రీమియర్ డేనియల్ స్మిత్, సర్రే మేయర్ బ్రెండా లాకీలు కూడా బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరిన వారిలో ఉన్నారని వెల్లడించారు. ఈ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవడానికి రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు.

## పార్టీలోకి ఆహ్వానించినప్పుడు తెలియదా అన్నదమ్ములమని..?

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు మంత్రి దక్కకపోవడంపై మరోమారు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "తొమ్మిది మంది ఎమ్మెల్యేలున్న ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నప్పుడు.. 11 మంది ఎమ్మెల్యేలున్న నల్గొండ జిల్లా నుంచి కూడా ముగ్గురుంటే తప్పేంటి? రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఇచ్చినప్పుడు అన్నింట్లో సమర్థులమైన మా అన్నదమ్ములిద్దరికీ మంత్రి పదవులు ఎందుకు ఇవ్వకూడదు? ఎప్పుడు, ఎవరికి పదవి ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుంది. ఆలస్యమైనా ఓపిక పడతా. పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మునుగోడు ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం ప్రభుత్వంతో కొట్లాడతా. అందుకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాతో కలిసి రావాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలను మునుగోడు ప్రజలు శాసించేలా చేసే సత్తా నాకుంది" అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది

- మొదటి పేజి తరువాయి

పులివెందులలో భయానక వాతావరణం ఉండేదని, కానీ ఈ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయడం గొప్ప మార్పుకు సంకేతమని లోకేశ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేసిన పులివెందుల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీ వైఖరిని ఎండగడుతూ, "వైసీపీ మూర?త్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే తప్ప, ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిందని, ప్రస్తుతం ప్రజలు నిర్భయంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించగలుగుతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు పదేపదే అడ్డగోలుగా అవాస్తవాలు మాట్లాడుతున్నారు. నోటీసు అందిన ఏడు రోజుల్లోగా కేటీఆర్‌కు సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలి. ఈ డిమాండ్లను పాటించని పక్షంలో.. చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుంది' అని కేటీఆర్ తరఫు న్యాయవాదులు తమ నోటీసులో పేర్కొన్నారు.

**భయపడేది లేదు**

**–బండి సంజయ్**

'ఆట మొదలైంది. లీగల్ నోటీసులకు భయపడను' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. నిజం సింహం లాంటిదని, దాన్ని స్వేచ్ఛగా వదిలేస్తే తనను తాను రక్షించుకుంటుందని పేర్కొన్నారు. నిందితులు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎందరో జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు.

## సుబ్లేడు - మేడిదపల్లి గ్రామాల రాకపోకలు బంద్

- భవనమ్మ ఆలయం సమీపంలో పొంగిపొర్లుతున్న వరద ప్రవాహం.
- ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలి..
- జిల్లా కాంగ్రెస్ నాయకులు,బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి





**సి కె న్యూస్, తిరుమలాయపాలెం.** రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు – మేడిదపల్లి గ్రామాల మధ్య గల భవానమ్మ ఆలయం సమీపంలోని వాగు పొంగి ప్రవహిస్తుండగా రాకపోకలు బంద్ చేశారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు,బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి,పంచాయితి కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాగును సందర్శించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భవానమ్మ ఆలయం సమీపంలో ట్రాక్టర్ అడ్డు పెట్టి రాకపోకలు జరుగకుండా నిలిపివేశారు.ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించాలని వారు కోరారు.మండలంలో అనేక వాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరేష్ రెడ్డి సూచించారు.

## వాజేడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.

- "మంగళవారం ప్రగల్లపల్లి మూలమలుపు వద్ద ప్రమాద ఘటన."
- "ద్విచక్ర వాహనం మరియు కార్ ఢీ"
- "ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కార్ చతిస్గడ్ రాష్టానికి చెందినదిగా అటుగా ప్రయాణిస్తున్న ప్రయాణికుల వివరణ"
- "అసలు పోలీసులకు సమాచారం అందిందా.! లేదా.? అనే విషయం తెలియాల్సి ఉంది."



**"ములుగు జిల్లా సీకే న్యూస్"** ములుగు జిల్లా వాజేడు మండలం ప్రగల్లపల్లి జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం సుమారు 9:30 ప్రాంతంలో ప్రగల్లపల్లి దేవర మర్రిచెట్టు మూలమలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. ద్విచక్ర వాహనం పల్సర్ గా స్థానికులు గుర్తించారు.. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఫోర్ వీలర్ కార్ చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన వాహనంగా ప్రస్తుత సమాచారం.. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులను కారు ఢీ కొట్టడంతో, సంఘటన స్థలంలోనే ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇద్దరికీ కూడా కాళ్లు విరిగినట్టుగా స్థానిక వివరణ... ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారులోనే క్షతగాత్రులను హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టుగా సమాచారం మరింత వివరాలు తెలియాల్సి ఉంది..

## హిందూ సంఘాల నాయకులు ముందస్తు అరెస్టు



**ఆగష్టు 12 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు హిందూ సంఘాలు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పెద్దమ్మ గుడి కూల్చిన సందర్భంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమాలకు వెళు త్నన్నటువంటి బిజెపి నాయకులను హిందూ సంఘాలను కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది

# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 12,** జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ మరియు ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 07 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని, సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు.

మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి.

గిరిజన మరియు గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు మరియు వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ మరియు అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,** పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్‌వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం అందంగా, ఆహ్లాదకరంగా మారేందుకు చుట్టూ నీడనిచ్చే పెద్ద చెట్లు, వెదురు మొక్కలు నాటడంతో పాటు పండ్ల చెట్లు, ఔషధ మొక్కలను ప్రణాళికబద్ధంగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలు విద్యార్థుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.

డైనింగ్ హాల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యర్థ పదార్థాల సమర్థమైన నిర్వహణ కోసం కంపోస్ట్ పిట్స్ నిర్మాణం, చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ సహకారంతో ఇప్పటికే చెత్త బుట్టలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి పెరుగుదల కోసం నిరంతర పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ విభాగం మరియు సివిల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నవభారత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ మరియు పీజీ కోర్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్‌లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా అందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల వసతి కోసం జరుగుతున్న సివిల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్య నభ్యసించేందుకు సుదూర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ గదులు, శానిటేషన్, తాగునీరు, భోజనశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు.విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూల వాతావరణం నెలకొల్పడమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి



చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

అదే విధంగా, యూనివర్సిటీ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా విస్తృత%శీ%గా ప్లాంటేషన్ చేపట్టాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్‌లో యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు,ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఇది ఒక ఉత్తమ విద్యా వాతావరణం అందించేలాగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథ పాలకులు ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,** జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు. మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్కిజు గూడ గ్రామంలో ఇంటి ఇంటికిబిజెపి కార్యక్రమం ..

**యాచారం ఆగస్టు 22 సి కె న్యూస్,** యాచారం మండలం మల్కిజు గూడ గ్రామం లో రెండు బూత్ లలో బూత్ అధ్యక్షులు సాయి, శివ మరియు మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం ముఖ్య అతిధులుగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లిజరుపుల విజయ్ నాయక్, మండల ఎన్నికల కన్వినర్ మేకల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాల వల్ల అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు నర్సరీ లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి కి తొడ్పాడలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పత్తి రాజు దేవరకొండ ఈశ్వర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, కార్యదర్శి బన్నే శివ,పల్లపు రవీందర్, చీర



రవి, శ్రీకాంత్ వంగూరి సాయి కుమార్, బూర సందీప్ తో పాటు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి.

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,**జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.

ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి, ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్.

- విధులలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు...
- గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్)ఆగస్టు 12,** భద్రాచలం పట్టణం లోని జిసిసి కార్యాలయం, జిసిసి స్టాక్ నిల్వచేసే గోడౌన్ లను తెలంగాణ రాష్ట్ర జిసిసి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జిసిసి కార్యాలయం అనేది పక్షపాతం లేకుండా పని చేయాలని ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై చేశారనే విషయంలో అధికారులు స్పష్టంగా ఉండాలని, రికార్డులన్నీ కరెక్ట్ గా మెయింటెనెన్స్ చేయాలన్నారు. జిసిసి కార్యాలయంలోని ఆయన రికార్డులను పరిశీలించారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం కానీ, జిసిసికి వచ్చిన ఆదాయ, వ్యయాలలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సహకార సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు ఏది అవసరమైన చేస్తున్నారని, జిసిసి లో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు, జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నత కోసం ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే సరుకుల విషయం లో, ప్రభుత్వ పథకాల విషయంలో సక్రమంగా అర్హులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. పనిలో అలసత్వం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు...

# స్పోర్ట్స్ డ్రెస్, ఐడి కార్డ్స్, షూస్, బెల్ట్ లు బహుకరించిన రమణారెడ్డి.

- గ్రామ అభివృద్ధి ప్రదాత బొడ్డు రమణారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బొడ్డు రమణారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సెంటర్ పాఠశాల, ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్, షూస్, ఐడెంటి కార్డు, మరియు బెల్ట్ లు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. వెంకటరమణారెడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలల మీద ప్రేమతో దాదాపు 3,00,000 రూపాయలు విలువగల మెటీరియల్ ఇప్పించడం జరిగింది. అదేవిధంగా సెంటర్ ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలకు కూడా విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్ షూస్, నోట్ బుక్స్, బెంచీలు, పెయింటింగ్ వేయించి గొప్ప దాతృత్వం చాటుకున్న వెంకటరమణారెడ్డికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ యువత, తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొడ్డు రమణారెడ్డి మాట్లాడుతూ సొంత ఊరుపై ఉన్న మమకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని, ముందు ముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందంజలో ఉంటానని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలను కాపాడే క్రమంలో గ్రామంలోని పెద్దలు, యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, మాజీ పాల సంఘం చైర్మన్ బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కలుకూరి శంకరయ్య, మాజీ వార్డ్ మెంబర్లు, పెద్దలు, యువత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఏడు గ్రామపంచాయతీలు.

- వెలగని వీధిలైట్లు, లోపించిన పారిశుధ్యం.
- వీధుల్లో కుక్కలు స్వైర విహారం.
- నూతన కార్పొరేషన్ కమిషనర్ కన్నెత్తి చూడని వైనం.
- సెక్రటరీలు గ్రామాల్లో చురుకైన పాత్ర పోషించేవారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/సుజాతనగర్ ప్రతినిధి,ఆగస్ట్ 12,** సుజాతనగర్ మండలం లోని ఏడు గ్రామ పంచాయతీ లను కార్పొరేషన్ లో కలిపి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిన సంఘటన సుజాతనగర్ లో ఏడు గ్రామపంచాయతీలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. సుజాతనగర్ మండలం 2016లో మండలాల విభజనలోవిభజన జరిగి సుజాతనగర్ మండలం ఏర్పడింది. సుజాతనగర్ మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఏర్పడి గత ప్రభుత్వంలో ఆ గ్రామపంచాయతీలకు సరైన నిధులను కేటాయించి అభివృద్ధి మార్గంలో నడిపించారు. గ్రామాలే పట్టణాలకు ఆయువు పట్టు. సుజాతనగర్ గ్రామ పంచాయతీలో ఉన్నప్పుడు గ్రామాలలో సెక్రటరీలు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో చురుకయినాకైన పాత్ర పోషించేవారు ఇప్పుడు ఆ పరిస్థితి సుజాతనగర్ లో ఏడు గ్రామ పంచాయతీ లను కార్పొరేషన్ గా ఏర్పాటు చేసిన తర్వాత కనపడేలేదు. ఎక్కడ చూసినా పారిశుద్యం లోపించింది ఏడు గ్రామ పంచాయతీలో ఏ గ్రామంలో సరైన సౌకర్యాలు మున్సిపాలిటీ అధికారులు కల్పించక ఎక్కడి కక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకు పోయిన చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతూ నాలుగు డివిజన్లో ఉన్న గ్రామాల్లోకి వెళ్లాలంటే ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సమీపించి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు కార్పొరేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో పిరికెడు బ్లీచింగ్ పౌడర్ చల్లిన సంఘటన కనబడలేదు. సుజాతనగర్ ప్రధాన రహదారిపై రోజుకు నాలుగైదు టాక్టర్లు పెట్టి ఆ సుజాతనగర్ ప్రధాన రహదారి పైన ఉన్న చెత్తాచెదారాన్ని ఆ, ఆ షాపుల్లో వచ్చే వ్యర్థాల్ని తొలగించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఈ మున్సిపాలిటీ అధికారులు గ్రామాలలో పేరుకుపోయిన చెత్త గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ ఏర్పడ్డ తర్వాత సుజాతనగర్ లో పర్యటించిన సందర్భాలు ఎన్నో వేళ్లపైన లెక్కించుకోవచ్చు సుజాతనగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల పేర్లతో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక అయోమయంలో పడి తలలు గోక్కుంటున్నారు. సుజాతనగర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం లో మున్సిపల్ అధికారుల పేర్లతో కూడుకున్న సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న నేటికీ మిషన్ భగీరథ నీళ్లు రాని గ్రామాలు ఎన్నో సుజాతనగర్ నాలుగు డివిజన్ల కార్పొరేషన్ లో కనబడుతున్నవి. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించాలని పారిశుధ్యం పనులు ముమ్మరం చేసి చెత్తాచెదారని తొలగించి దుర్వాసన వెదజల్లే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను, శుభ్రం చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాల నుంచి గ్రామాలలో ప్రజలను కాపాడాలని సుజాతనగర్ డివిజన్లో ప్రజలు కోరుకుంటున్నారు. పై విషయాల ను అధికారులు గమనించి సరైన ప్రాతిపదికతో గ్రామాలలో పర్యటించి రాబోవు విష జ్వరాల విపత్తు నుంచి కాపాడాలని, వీధిలైట్లను బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేయించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థిగా మారిన జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్



**ఆగష్టు 12 (సీ కే న్యూస్)** చేగుంట మండలంలోని చందాయి పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాన్ని విద్యార్థులు కలిసి, విద్యార్థిగా మారి, పాఠాన్ని శ్రద్ధగా విన్నారు, వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ టీచింగ్ డైరీ రాయాలని, విద్యార్థులకు ఇంగ్లీషులో,తెలుగులో వ్రాయడం చదవడం నేర్పించాలని , పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలని, అనంతరం ఉపాధ్యాయ బోధన తీరును స్వయంగా విద్యార్థిగా మారి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న లైబ్రరీని గ్రామస్తులు కూడా ఉపయోగించుకునే విధంగా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులను, తల్లిదండ్రుల మీటింగ్ కు హాజరై విధంగా గ్రామస్తులు చూడాలని వారు అన్నారు.వృధాగా ఉన్న ఎస్సి హాస్టల్, పాత ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పబ్బ నగేష్ గుప్తా, శోభన్, మజామిల్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, రవీందర్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు

# వర్కట్ పల్లి-నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల వాగుపై బ్రిడ్జిని నిర్మాణం చేయాలి..

-సిపిఎం డిమాండ్



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 12.**
వర్కట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల వాగులో బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు

మంగళవారం రోజున వరకట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఉన్న ఈదుల వాగులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు దశాబ్దాలుగా అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు మారుతున్నారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారని విమర్శించారు

భువనగిరి నియోజకవర్గ చివరి చివరి గ్రామంగా ఉన్న వర్కట్పల్లి-మునుగోడు నియోజకవర్గం చివరి గ్రామంగా ఉన్న నేలపట్ల గ్రామాల మధ్యన చిన్నపాటి వర్షాలు కురిసిన ఈదుల వాగులో నీరు ప్రవహించి ప్రయాణికు లతోపాటు వివిధ పరిశ్రమల్లో మరియు వివిధ పనుల కోసం చౌటుప్పల్ కు వెళ్లే వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీకి చెందినప్పటికీ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టలేకపోయారని ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను కలిగి ఉన్నప్పటికీ సమస్యను పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు అనేకమంది పొద్దుటూరు,వరకట్పల్లి, సంగం, గ్రామాలకు చెందిన నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న వివిధ పరిశ్రమల్లో పనులు చేస్తున్నారని ఏ రాత్రి వర్షం వచ్చి ఈదుల వాగు నిండుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు ఇటీవల కాలంలో ఈ వాగులో కారులో ఏడు మంది చిక్కుకుపోయారని స్థానికుల సహకారంతో తమ ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించి బ్రిడ్జిని నిర్మించాలని,అదేవిధంగా పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల మధ్యన అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం వర్కట్పల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ,నాయకులు మాదుగుల లక్ష్మయ్య,గోగు కిష్టయ్య,బక్కయ్య, అంజయ్య,కానుగు శ్రీనివాస్, చందు,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన, ఎంపీడీవో



**ఆగస్టు 12 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ చందాయిపేట గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు 30, లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించిన, చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి , ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ
ఎన్నో సంవత్సరాల తర్వాత, ప్రతి పేదవాడి స్వంత ఇంటి కళ నెరవేరుతున్న సందర్భంగా సంతొషం వ్యక్తం చేస్తూ త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు, అనంతరం లబ్ధిదారులు ఎంపీడీవో ను చిన్నారెడ్డిని మాకు ఇసుక లేక చాలా ఇబ్బంది అవుతుందని త్వరగా వచ్చేటట్లు చూడండి అని అనడంతో ,ఎంపీడీఓ చిన్న రెడ్డి లబ్ధిదారులతో మాట్లాడుతూ, మీకు అల్లి వాగు నుండి ఉసెకే త్వరలోనే పంపించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కృష్ణ. మొజాంబిల్.శోభన్, విజయ్, ఎల్లమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

**రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**సి కె న్యూస్ ప్రతినిధి:**గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి జరగాలంటే క్రీడా మౌలిక సదుపాయాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.
మక్తల్ నియోజకవర్గం మక్తల్,ఆత్మకూరు,నార్వ, ఉట్కూరు మండల కేంద్రాల్లో మరియు అమరచింత, వనపర్తి జిల్లా కేంద్రాల్లో క్రీడా మైదానాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు కై అధికారులతో ఆయన ఆయా ప్రాంతాలను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందాలంటే మండలా నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని ఆ ఆలోచన తోటే ఇప్పటివరకు మౌలిక సదుపాయాలేని మండల కేంద్రాల పైన దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అంచలంచలుగా అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

క్రీడల అభివృద్ధికి నూతన క్రీడా విధానం ప్రకటించుకొని దాని పటిష్టంగా అమలు చేయడానికి జరుగుతున్న కృషిలో భాగంగానే క్రీడా మైదానాల నిర్మాణము మౌలిక సదుపాయాల పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

ఒక దశాబ్ద కాలం నుండి ఎంతో వెనకబాటుకు గురైన మక్తల్ నియోజకవర్గంలో సమర్థవంతమైన క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడానికి కృషి చేస్తామని తెలిపారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో గ్రామీణ క్రీడా రంగ మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ స్పష్టమైన కార్యాచరణకు పూనుకోవడం హర్షనీయమని అన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ అన్ని రాష్ట్రాల్లో కన్నా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాల దినోత్సవం అని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 25వ తేదీన ఎల్ బి టెన్నిస్ కాంప్లెక్స్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి స్థానిక ప్రజా ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు చంద్రారెడ్డి, రవీందర్, భాష, అశోక్ కుమార్ మధు తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,**హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి తిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్.ఎం.పీ. డాక్టర్‌గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08న దురదపాడు (గ్రా) నుండి ఫోన్ వచ్చినదని, పేషెంట్ వైద్యం చేయడానికి వెళుతున్నానని తనకు వరుసకు కోడలైన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడని తాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేను వచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాత కూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022 డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను, లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికల చేను రామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి, మందులు కొనడానికి భద్రాచలం వెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్ చేయగా, నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావు గారి జీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందని వార్త వాట్సాప్ గ్రూప్‌లో రావడంతో నా కుమారుడు విజయబాలు హైదరాబాద్ నుండి వాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండా ఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుడి భుజం నుండి పదునైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులు ఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ బి. రాజేష్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదుపరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. బాలకృష్ణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలం తుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ ( నజీర్, థంగ్లి ) అట్టి హత్య చేశాడని, అప్పటి ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాద, ప్రతి వాదనలు విన్న తదుపరి షేక్ నజీర్ పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి. నాగేశ్వరరావు లు సహకరించారు.

# ప్రభుత్వం ఆర్ధికంగా ఇబ్బందులలో ఉన్న ప్రజశేయస్సే ముఖ్యంగా పని చేస్తున్నాం.

- సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)ఆగస్టు 12,**తెలంగాణ రాష్ట ప్రభుత్వంలి ఆర్ధికంగా లోటులో ఉన్నప్పటికి,ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను ఒకోక్కటి గా నెరవేరుస్తు,ప్రజలు ఆరోగ్యం బాగోలేక దావాఖనలో వైద్యం కు అయ్యే ఖర్చుల నిమిత్తం,పేద ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశంతో సిఎంఆర్ఎఫ్ పేరిట అందచేస్తున్న చెక్కులను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందుఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు కోరం కనకయ్య పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు , ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,టౌన్ నాయకులు మాడుగుల సాంబ మూర్తి,టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,నాయకులు బోళ్ళ సూర్యం,గండె సదానందం,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,ప్రసన్న కూమార్,క్రిష్ణ ప్రసాద్,ఈసం లక్ష్మణ్,బండి ఆనంద్,దండుగుల శీవ,కల్తి పద్మ,పాయం స్వాతి,సుదర్శన్ కోరి తదితరులు పాల్గోన్నారు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),ఆగస్టు 12 :**టేకులపల్లి మండల కేంద్రంలో మంగళవారం 97 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎంఆర్‌ఎఫ్(ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కులను పంపిణీ చేశారు. టేకులపల్లి క్యాంప్ ఆఫీస్లో జరిగిన ఈ కార్యక్రమంలో రూ.33.10 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని, పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా తమ ప్రభుత్వం చూస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. టేకులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ ,మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, , మధురెడ్డి, సంజయ్, సరిత, భూక్యా శంకర్, సర్దార్, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, రాందాస్, బానోత్ రవి, శంకర్,ఈశ్వర్, నవీన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్
- ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) ఆగస్టు 12:**టేకులపల్లి మండల కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ హాజరైయ్యారు, అనంతరం రామచందర్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు సుందర్ పల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశంలో షాహిద్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలల్లో ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు గూగులోత్ సోనీ దేవ, ఐత శ్రీరాములు,శ్రీను, భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జి.యం.ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాలకు సౌండ్ బాక్స్



**ఆగష్టు 12 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ పెద్ద శివనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక, కార్యక్రమాలను, పాఠశాల అసెంబ్లీ, స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల,ప్రభాత భేరి నిర్వహించడానికి, అభ్యాసనా సామర్థ్యాల అభివృద్ధికి 5000/- రూపాయల విలువైన సౌండ్ బాక్స్ ను జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఏ ఎస్ ఓ చరణ్, చేతుల మీదుగా పాఠశాలకు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కంటే ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా నమోదు జరిగిందంటే దానికి కారణం ఈ పాఠశాల ఉపాధ్యాయుల అద్భుత పనితీరు అని, గతంలో ఇచ్చిన జ్ఞానంతో ఆనందం వర్క్ బుక్స్ ను చాలా బాగా ఉపయోగించి పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచినందుకు అభినందనలు తెల్పడం జరిగింది. భవిష్యత్తులో కూడా మా ఫౌండేషన్ కార్యక్రమాలను మీ పాఠశాలలో ఇలాగే కొనసాగిస్తామని తెలుపడం జరిగింది.

ఏ ఎస్ ఓ,చరణ్,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే, భవిష్యత్తులో మీరు గొప్ప టీచర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా మారాలంటే విద్య వల్లనే సాధ్యమని తెలుపడం జరిగినది..

పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ బృంద సభ్యులను సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది

ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,ఏ ఎస్ ఓ చరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సంతోషి, పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి..

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...

**ఎల్బీనగర్ ఆగస్టు 12 సి కే న్యూస్**



హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనిలో ఉన్నటువంటి నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అంకితభావం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని తద్వారా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని వారికి పిలుపునిచ్చారు . ముఖ్యంగా సత్ప్రవర్తనతో ఉన్నతమైన కొత్త ఆలోచనలతో తాము ఎంచుకున్న రంగాలలో పురోగమించాలన్నారు. అదేవిధంగా ఉత్తమమైన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు,ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, మరియు మానస, ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్,దివ్య , ప్రియాంక సాఫ్టిల్స్ రీజనల్ హెడ్ జోజి రెడ్డి ,అకడమిక్ డీన్స్ ,వైస్ ప్రిన్సిపల్స్ , పిఈటిలు, బోధన, బోధనేతర సిబ్బంది, పేరెంట్స్ పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం..



- ఘనంగా డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి..

**ఎల్బీనగర్, ఆగస్టు 12, సి కే న్యూస్** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఏ దుర్గాప్రసాద్ డాక్టర్. షియాలి రామామృత రంగనాథన్ ,గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా వారు 100 కి పైగా పుస్తకాలు రచించి , 1500 గ్రంథాలయ శాస్త్ర పరిశోధన వ్యాసాలు ప్రచురించారని, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, భారతదేశ మొట్ట మొదటి విశ్వవిద్యాలయ గ్రంథపాలకులుగా, జాతీయ ప్రొఫెసర్గా, పద్మశ్రీ అవార్డును పొందారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్. రంగనాథన్ సేవలు గ్రంథాలయ అభివృద్ధితో పాటు, గ్రంథాలయ సమాచార శాస్త్రాన్ని భారతదేశంలో వివిధ యూనివర్సిటీలలో అభివృద్ధి చేశారని, విద్యార్థులు కళాశాల గ్రంధాలయాన్ని వినియోగించుకొని జీవిత నిర్మాణం చేసుకోవాలని, చదివే అలవాటును పెంపొందించుకోవాలని, అకాడమిక్ సెమిస్టర్ పరీక్షలతో పాటు, ప్రవేశ పరీక్షలు పోటీ పరీక్షలపై ప్రిపేర్ కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్. యాదగిరి రెడ్డి, డాక్టర్ మక్ల, డాక్టర్. వెంకటేశ్వర్లు, డాక్టర్. అపర్ణ చతుర్వేది, డాక్టర్ శారద, డాక్టర్ నాగరాజు, డాక్టర్. అనిత, డాక్టర్.బాల నరసింహ, డాక్టర్.శేఖర్, మల్లేశం, డాక్టర్.యాదయ్య , రజిత, గ్రంథాలయ సిబ్బంది ఉదయ్ నాయక్ మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాఠకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోదాముల ద్వారా రైతుల పంట ఉత్పత్తులు సురక్షితం..

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి..

**ఎల్బీనగర్, ఆగస్టు 12, సి కే న్యూస్**

కోహెడ గ్రామం, సర్వే నంబర్ 507లో ది తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆధునిక గోదాం, సంఘ రైతులు/సభ్యుల ధాన్యం నిల్వ, కొనుగోలు, అమ్మకాల కోసం అధికారికంగా వినియోగానికి కేటాయించబడింది. ఈ గోదాములను మంగళవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గోదాముల ద్వారా రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు న్యాయమైన ధరలకు అమ్ముకునే అవకాశాలు పెరుగుతాయి. సంఘ సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మరెడ్డి, సంజీవ్ రెడ్డి, చేపల యాదగిరి, కృష్ణరెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్షమామ్మ, శీలం లక్షమామ్మ, సొసైటీ సీఈఓ వై. రాందాస్, గడ్డన్నారం ఎ.ఎం.సి వైస్ చైర్మన్ భాస్కర చారి, బిళ్ళకంటి శేఖర్ రెడ్డి, మంకాల దాస్, సొసైటీ సిబంది, రైతులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న పెళ్లి.. లవర్ తో ఐదుగురు పిల్లల ఫుట్ బాల్ స్టార్ వివాహం



అతడు తరానికి ఒకడులాంటి ఫుట్ బాల్ ప్లేయర్... జట్టంతా ఒకెత్తయితే అతడు ఒక్కడే ఒక ఎత్తు.. ప్రపంచ కప్ లు గెలవకున్నా, ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్న సూపర్ స్టార్. తన స్టయిల్ అయితే.. ప్రపంచంలోని అందరు క్రీడాకారులకు పెద్ద ఆకర్షణ.. ఇక అమ్మాయిలైతే పడి చచ్చిపోతారు..! అలా ఎంతో ఇష్టపడిన ఓ అమ్మాయిని అతడు కూడా ఇష్టపడ్డాడు. దాదాపు పదేళ్లుగా ఇద్దరూ సహజీవనం సాగిస్తున్నారు.

**అతడి పేరే ఓ మంత్రం**

క్రిస్టియానో రొనాల్డో.. ప్రపంచ ఫుట్ బాల్ లో అతడి పేరే ఒక మంత్రం..! ఇప్పుడు అతడి వయసు 40. పోర్చుగల్ జట్టుకు 2003 నుంచి ఆడుతున్నాడు. సుదీర్ఘకాలం కెప్టెన్ కూడా. అయితే, పోర్చుగల్ కంటే వివిధ ఫుట్ బాల్ లీగ్ లకు ఆడుతూ అత్యంత విజయవంతం అయ్యాడు. తమ దేశానికి ప్రపంచ కప్ మాత్రం అందించలేకపోయాడు. కారణం.. పోర్చుగల్ జట్టులో రొనాల్డోకు దగ్గరగా వచ్చే ఆటగాడు ఒక్కడు కూడా లేకపోవడం. ఫుట్ బాల్ వంటి ఆటలో ఒక్కడితో ఏం సాధ్యం కాదు. అందుకే పోర్చుగల్ ప్రపంచ విజేతగా నిలవలేకపోయింది. కానీ, రొనాల్డోకు మాత్రం ఎప్పటికీ ఆదరణ తగ్గలేదు.

**లీగ్ సూపర్ స్టార్**

ఇక ఈ తరంలో ప్రపంచ ఫుట్ బాల్ ను ఏలిన ఆటగాళ్లలో ఒకరు రొనాల్డో అయితే మరొకరు అర్జెంటీనా కెప్టెన్ లయోనల్ మెస్సీ. ఇద్దరిని పోలిక తెస్తూ అభిమానులు రెండు వర్గాలుగా చీలిపోయిన సందర్భాలు అనేకం. మరోవైపు రొనాల్డో ప్రస్తుతం సౌదీ ప్రొ లీగ్ లో అల్ నసర్ క్లబ్ తరఫున ఆడుతున్నాడు. మొత్తం 30 మ్యాచ్ లలో 25 గోల్స్ చేశాడు. మూడు గోల్స్ కు సాయం చేశాడు.

-రొనాల్డో 2016 నుంచి జార్జినా రొడ్రిగెజ్ తో ప్రేమలో ఉన్నాడు. తాజాగా వీరి ఎంగేజ్ మెంట్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జార్జినా డైమండ్ రింగ్ ధరించి రొనాల్డోతో ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. రొనాల్డో-జార్జినాకు ఇద్దరు పిల్లలుండగా, సరోగసీ ద్వారా ముగ్గురు పిల్లలున్నారు. త్వరలో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నారు. 2026లో ఫుట్ బాల్ ప్రపంచ కప్ జరగనుంది. ఖతర్ లో 2022లో జరిగిన ప్రపంచ కప్ లో రొనాల్డోను కీలక సమయంలో పక్కనపెట్టారు. వచ్చే ప్రపంచ కప్ నాటికి రొనాల్డో పోర్చుగల్ జట్టులో ఉండడం అనుమానమే?

## ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటిన తర్వాత బోడ మల్లయ్య... మరోసారి సంచలన వ్యాఖ్యలు..

మంత్రి పదవిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యాలు రోజు రోజుకు వైరల్ గా మారుతున్నాయి. నిన్నటికి నిన్న 'రాజగోపాల్ కు మంత్రి పదవి ఇస్తామన్న మాట వాస్తవం. కానీ రాజకీయ సమీకరణాలతో ఇవ్వలేకపోయాం' అన్న భట్టి వ్యాఖ్యాలను ఎక్స్ లో పోస్ట్ చేసి రేవంత్ సర్కార్ ను విమర్శించిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మరో అంశను తలకెత్తుకున్నారు. తనకు మంత్రి పదవి ఆఫర్ చేస్తేనే కాంగ్రెస్ లోకి వచ్చానని లేదంటే బీజేపీలోనే కొనసాగేవాడినని గతంలో చెప్పిన రాజగోపాల్ రెడ్డి అన్నదమ్ములు ఒక పార్టీలో ఉంటే ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వద్దని రాజ్యాంగంలో రాసుందా? అంటూ ప్రశ్నించరు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై పలువురు నాయకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

తనకు మంత్రి పదవి ఇవ్వకుండా ఎవరు అడ్డుకుంటున్నారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలని ప్రశ్నించారు. తను పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత హైకమాండ్ తిరిగి ఆహ్వానించిందన్నారు. తనకు మంత్రి పదవి హామీ ఇస్తేనే వచ్చినట్లు చెప్పిన ఆయన ఇప్పుడు తన సోదరుడు వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఉందని తనకు ఇవ్వకుండా ఉండడం సరికాదన్నారు. వెంకట్ రెడ్డి నేను అన్నదమ్ములమని అప్పుడు వారికి తెలియదా..? అని ప్రశ్నించారు. ఇద్దరు సమర్థవంతమైన నేతలని పెద్దలకు తెలిసిందే కదా అన్నారు. అలాంటప్పుడు ఇద్దరికి మంత్రి పదవి ఇస్తే ఏమవుతుందని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి దాదాపు మూడేళ్లు కావస్తుందని అయినా తాను వేచి చూస్తానని మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటిన తర్వాత బోడ మల్లయ్య.. లాగా హైకమాండ్ హామీ ఉందని దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను తీసుకున్న హైకమాండ్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా తనకు మంత్రి పదవిపై గట్టి హామీ ఇచ్చిందని తెలిపారు. కేవలం 9 నియోజకవర్గాలు ఉన్న ఖమ్మంకు ముగ్గురు మంత్రులను కేటాయించారు.. అలాంటిది 11 నియోజకవర్గాలు ఉన్న నల్గొండకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. గతంలో భువనగిరి ఎంపీగా చేశాను. నల్గొండకు ఎమ్మెల్సీ చేశాను. ఇప్పటికే మునుగోడు వెనుకబడి ఉంది. అభివృద్ధి చేయాలంటే నిధులు కావాలని, అందుకే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పుకచ్చారు.

ఏది ఏమైనా రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి లొల్లి ప్రభుత్వాన్ని రోజుకో చిక్కులో నెడుతోంది.

## ప్రాపర్టీ ట్యాక్స్-2025లో మార్పులు ఇవే.. ఇక చెల్లింపులు మరింత సులభం..

నరేంద్రమోడీ కేంద్రం పగ్గాలు చేపట్టిన తర్వాత చాలా చట్టాలను మారుస్తూ వస్తుంది. బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న అనేక చట్టాల్లో అనేక మార్పులు తెచ్చి కొన్నింటిని సైతం తొలగించింది. న్యాయ వ్యవస్థ పేరు ఇండియన్ పీనల్ కోడ్ ను మార్చి భారత న్యాయ సంహిత పేరును తీసుకువచ్చింది. అలాగే అందులోని చట్టాలను కూడా మార్పులు, సవరణలు చేపట్టింది. ఇందులో భాగంగా మరో చట్టాన్ని సవరించేందుకు మోడీ కేబినెట్ శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ నిన్న (ఆగస్ట్ 11) లోక్ సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025ను ప్రవేశపెట్టింది. దీన్ని సభ కేవలం మూడు నిమిషాల్లోనే ఆమోదించింది.


**ఇప్పటికే లోక్ సభ ఆమోదం..**

లోక్ సభలో ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభకు వెళ్లి అక్కడ కూడా ఆమోదం పొంది, రాష్ట్రపతి సంతకం అనంతరం చట్టంగా మారి అమలవుతుంది. ఈ బిల్లు 1961 ఆదాయపు పన్ను బిల్లును పూర్తిగా మార్చబోతోంది. ఈ బిల్లులో ప్రాపర్టీ టాక్స్ కు సంబంధించి మార్పులు ఉంటాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.

**చాలా సమస్యలకు పరిష్కారం..**

1961లో చేసిన బిల్లలో 30 శాతం తగ్గింపును ఉంటే దాన్ని ఎప్పుడు క్లయిమ్ చేయాలో స్పష్టంగా వివరించలేదు. ఇప్పుడు చేసిన బిల్లులో దాన్ని మార్చారు. ఆదాయపు పన్ను ట్టం 1961లో 23, 24 సెక్షన్లను మరింత స్పష్టంగా చెప్పాలి. నిర్మాణానికి సంబంధించిన వడ్డీ (ఇల్లు నిర్మించే ముందు చెల్లించే రుణానికి సంబంధించిన వడ్డీ) కోసం మినహాయింపు ఉంటుంది. ఇది సొంత ఇంటికి అయినా లేదా అద్దె ఇంటికైనా వర్తిస్తుంది. నిరుపయోగంగా ఉన్నా.. చాలా కాలం ఖాళీగా ఉన్న వ్యాపార ఆస్తులపై ఎలాంటి పన్ను ఉండదు. ఇంటి నుంచి వచ్చే ఆదాయం వృత్తి పరంగా ఉపయోగిస్తేనే పన్ను ఉంటుందని క్లాజ్ 20 చెప్తుంది. ఇక పోతే పన్ను స్లాబ్ విధానంలో ఎలాంటి మార్పు లేదు. గతంలో లాగానే ఇప్పుడు కూడా ఉంది.

# వైసీపీలో ప్రయోగాలు.. విషయం ఇదీ.. !



ప్రతిపక్షం వైసీపీలో ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. నియోజకవర్గాల్లో మార్పుల నుంచి జిల్లాల ఇంచార్జిల వరకు ఈ మార్పులు కొనసాగుతున్నాయి. ఏడాది కిందట ఎన్నికల అనంతరం మార్పులు చేసిన పార్టీ అధినేత జగన్.. ఇప్పుడు మరోసారి మార్పుల దిశగా అడుగులు వేస్తున్నారు. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. వీటి కారణంగానే మరోసారి పార్టీలో మార్పులు జరుగుతున్నాయని అంటున్నారు. గత 10 మాసాల కిందట జరిగిన మార్పుల్లోనూ ఇప్పుడు కొన్ని తీసివేతలు ఉంటాయని చెబుతున్నారు.

**ప్రధానంగా ఇవీకారణాలు:**

1) నియోజకవర్గాల్లో నేతలపై పట్టు లేకపోవడం: ప్రస్తుతం నియోజకవర్గాల్లో ఇంచార్జులుగా ఉన్న నాయకులకు పట్టు లేదన్న టాక్ వినిపిస్తోంది. ఉదాహరణకు విజయవాడ పశ్చిమలో గత ఎన్నికల సమయంలో ఆసిఫ్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆయన పుంజుకోలేక పోతున్నారు. బలం ఎక్కడా కనిపించడం లేదు. ఇక, ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోనూ.. పరిస్థితి ఇలానే ఉంది. నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఇక్కడ పుంజుకోలేక పోతున్నారు. ఇలా.. ఉన్న నియోజకవర్గాల్లో మార్పులు చేయనున్నారు.

2) పాతవారికే ఛాన్స్: ప్రస్తుతం నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఇంచార్జులు లేరు. గత ఎన్నికల్లో చేసిన మా ర్పుల కారణంగా.. నియోజకవర్గాలపై ప్రభావం పడింది. నేతలను ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పు చేసిన ఫలితంగా.. రెండు చోట్లా పార్టీ పట్టు పోగొట్టుకుంది. ఈ క్రమంలో ఇప్పుడు పాతవారికే తిరిగి వారి వారి నియోజకవర్గాలను అప్పగించనున్నారు. తద్వారా తిరిగి బలమైన నియోజ కవర్గాలు సాధించేలా ప్లాన్ చేస్తున్నారు. సుమారు 50 నియోజకవర్గాల్లో పాతవారికే ఛాన్స్ చిక్కనుంది. ఇదే సమయంలో అభ్యర్థులు లేని నియోజకవర్గాల్లో కొత్త వారికి ఛాన్స్ ఇవ్వనున్నారు.

3) జిల్లాల ఇంచార్జులు: ప్రస్తుతం జిల్లాలకు ఉన్న ఇంచార్జ్‌ల పనితీరుపై విమర్శలు వస్తున్నాయి. కొందరు బాగానే పనిచేస్తున్నా.. మరికొందరు వెనుకబడుతున్నారు. వీరిపై ఇప్పటికే రిపోర్టులు తెప్పించుకున్న పార్టీ అధినేత మార్పులు, చేర్పుల దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు. తద్వారా యాక్టివ్‌గా ఉండే వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలానే.. జిల్లాల నేతలపై కూడా ప్రత్యేకంగా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా జిల్లాల్లో జరుగుతున్న రాజకీయాలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడంతోపాటు వాటిని కంట్రోల్ కూడా చేయనున్నారు.

# చైనాపై వెనక్కి తగ్గిన ట్రంప్.. భారత్ పై ఎందుకంత పగ?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, ముఖ్యంగా ఇతర దేశాలపై సుంకాల విధింపు విషయంలో చాలా వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారు. చైనా, భారత్‌ల పట్ల ఆయన అనుసరించిన వైఖరిలో స్పష్టమైన తేడా కనిపించింది. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ పదేపదే గడువు పొడిగిస్తూ మెతక వైఖరిని ప్రదర్శించగా, రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్‌పై అదనపు సుంకాలు విధించడానికి సిద్ధమయ్యారు. ఈ వైరుధ్యానికి గల కారణాలను తెలుసుకుందాం.

**చైనా పట్ల ట్రంప్ వైఖరి**

ట్రంప్ చైనాను ప్రధాన వాణిజ్య ప్రత్యర్థిగా పరిగణించారు. చైనా వస్తువులపై భారీ సుంకాలు విధించి "ట్రేడ్ వార్" ప్రారంభించారు. అయినప్పటికీ, ఈ యుద్ధాన్ని ముగించి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ ఆసక్తి చూపారు. దీనికి ప్రధాన కారణాలున్నాయి.

చైనా అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటి. అక్కడ వస్తువులను అమ్ముకోవడానికి అమెరికా కంపెనీలు ఆసక్తి చూపేవారు. అందుకే, ట్రేడ్ వార్‌ను కొనసాగించడం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టం వాటిల్లుతుందని ట్రంప్ భావించి ఉండవచ్చు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ చెప్పినట్లుగా, చైనాతో అమెరికా సంబంధాలు కేవలం చమురు కొనుగోళ్లపై ఆధారపడలేదు. మేధో సంపత్తి హక్కుల దొంగతనం, వాణిజ్య లోటు, దక్షిణ చైనా సముద్రంలో ఉద్రిక్తతలు వంటి అనేక సంక్లిష్ట సమస్యలు ఈ సంబంధాలను ప్రభావితం చేస్తాయి. వీటి పరిష్కారానికి చర్చలు అవసరమని ట్రంప్ గుర్తించారు. చైనాతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా తన ఒక విజయంగా చెప్పుకోవచ్చని ట్రంప్ భావించి ఉండవచ్చు.

**భారత్‌పై కఠిన వైఖరికి కారణాలు**

చైనాతో పోలిస్తే, భారత్‌పై ట్రంప్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు.. భారత్ రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తోందనే కారణాన్ని ప్రధానంగా చూపించి సుంకాలు పెంచేందుకు ప్రయత్నించారు. దీని వెనుక ఉన్న కారణాలున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత, అమెరికా రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించింది. రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని ఇతర దేశాలను కోరింది. అయితే, తన దేశీయ అవసరాల కోసం భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఇది అమెరికా విధానాలకు విరుద్ధంగా ఉండటంతో ట్రంప్ అసంతృప్తి చెందారు. భారత్‌తో అమెరికాకు వాణిజ్య లోటు ఉంది. దీనిని తగ్గించుకోవడానికి ట్రంప్ ప్రయత్నించేవారు. అందుకే, సుంకాలు విధించడం ద్వారా భారత్‌ను లొంగదీసుకుని తమకు అనుకూలంగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని చూశారు. అమెరికాలో ట్రంప్‌కు మద్దతు ఇచ్చే వర్గాలలో రష్యా వ్యతిరేకులు ఎక్కువగా ఉన్నారు. భారత్‌పై కఠినంగా వ్యవహరించడం ద్వారా దేశీయంగా వారికి మద్దతు లభిస్తుందని ట్రంప్ భావించి ఉండవచ్చు.

ట్రంప్ విధానాలు అన్నీ కూడా "అమెరికా ఫస్ట్" అనే నినాదం ఆధారంగానే ఉండేవి. చైనాతో వాణిజ్య ఒప్పంద చర్చల గడువును పొడిగించడం వెనుక పెద్ద వాణిజ్య భాగస్వామ్యాన్ని నిలుపుకోవాలనే ఆలోచన ఉండవచ్చు. అదే సమయంలో భారత్‌తో వాణిజ్య సంబంధాలు అంత సంక్లిష్టం కాదని, సుంకాల ద్వారా సులభంగా ఒత్తిడి తీసుకురావచ్చని ట్రంప్ భావించి ఉండవచ్చు. ఏదేమైనా, ఒకే రకమైన చర్యలకు (రష్యా నుంచి చమురు కొనుగోలు) రెండు వేర్వేరు దేశాలపై విభిన్నమైన వైఖరిని ప్రదర్శించడం ఆయన విధానాల్లోని వైరుధ్యాన్ని స్పష్టం చేస్తుంది.

# బిహార్ ఓట్ల లెక్కలతో సిద్ధంగా ఉండండి.. ఈసీకి సుప్రీం అల్టిమేటం



మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న బిహార్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రాజకీయ మంటలు రేపిన సంగతి తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నెల 1నే ముసాయిదా ప్రకటించగా.. ఆ లెక్కలు చూసిన ప్రతిపక్షాలు తమ ఆరోపణలకు పదును పెట్టాయి. బిహార్ అంటేనే కాస్త వ్యవస్థల పట్ల అపనమ్మకం. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వెలువడింది. నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్ల నుంచి ముసాయిదాలో 7.24 కోట్లకు తగ్గింది. అక్టోబరు-నవంబరులో ఎన్నికలు ఉండే అవకాశం ఉన్న బిహార్ లో సెప్టెంబరు 30న తుది జాబితాను ప్రకటించనున్నారు.

**ఈసీ నిర్ణయంపై సవాల్...**

మహారాష్ట్ర ఎన్నికల్లో తమకు అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ దారుణ ఓటమిపాలైన ఇండియా కూటమికి బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఓ ఆయుధంగా మారింది. ఓట్ల అవకతవకలతోనే తాము మహారాష్ట్ర సహా లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోయామంటున్న ఇండియా కూటమి పార్టీలు ఇప్పుడు బిహార్ లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిని విచారణకు స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. సరైన వివరాలు, అన్ని గణాంకాలతో సిద్ధంగా ఉండాలంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్చ బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.

**బతికున్న 12 మంది చనిపోయినట్లు..**

బిహార్ ప్రధాన ప్రతిపక్షం ఆర్జేజీ నాయకుడు మనోజ్ ఝా వేసిన పిటిషన్ పై ఆయన తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది బతికి ఉన్నవారిని చనిపోయినట్లుగా చూపారని తెలిపారు. కొన్నిచోట్ల చనిపోయినవారిని బతికున్నట్లు చూపారని పేర్కొన్నారు. అయితే, ఇవన్నీ తప్పిదాలని, సహజంగా జరిగేవే అని ఈసీ తరఫున న్యాయవాది రాకేశ్ ద్వివేది తెలిపారు. బిహార్ లో ప్రకటించినది ముసాయిదా మాత్రమేనని పేర్కొన్నారు.

ఇరుపక్షాల వాదలన అనంతరం సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఈసీకి సూచించింది. ఈ క్రమంలో ఎస్ఐఆర్ కు ముందు ఎందరు ఓటర్లున్నారు? గతంలో నమోదైన మరణాల సంఖ్య, ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్యలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది.

కాగా, ఎస్ఐఆర్ అంశంపై గత నెలలో సుప్రీం స్పందించింది. మూకుమ్మడిగా ఓట్లను తొలగిస్తే తాము వెంటనే జోక్యం చేసుకుంటామని తెలిపింది. గత నెల 10న విచారణ సందర్భంగా ఎస్ఐఆర్ ఆపేందుకు స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో ఓటరు ఐడీలను ప్రాథమిక పత్రాలుగా తీసుకోవాలని సూచించింది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పాత ఫార్ములాతోనే చంద్రబాబు వెలుతున్నారుగా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాత ఫార్ములాతోనే ఈసారి కూడా ముందుకు వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో అయితే వెళ్లారో అదే ఫార్ములాను ఈసారి కూడా ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి మూడేళ్ల గడువు పెట్టారు. అంటే 2028వ సంవత్సరం నాటికి మొదటి దశ అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యాన్నిఅధికారులకు నిర్దేశించారు.

**రాజధాని నిర్మాణ పనులు పూర్తయితే...**

అమరావతి రాజధాని నిర్మాణం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే కొంత హైప్ వస్తుందని భావిస్తున్నారు. భారీభవనాలతో పాటు అక్కడ అధికారుల నివాసాలకు సంబంధించిన పనులు కూడా పూర్తవుతాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందన్న భావన అధికార పార్టీ నేతల్లో ఉంది. అయితే రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టు పొందిన సంస్థలు భవన నిర్మాణ కార్మికులకుగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఉపయోగించడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో ఏపీకి చెందిన భవన నిర్మాణ కార్మికులను వినియోగించుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది.

**సాగు, తాగు నీరు అందించగలిగితే...**

పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ప్రస్తుతం ఎనభై శాతం పూర్తయ్యాయయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. 2027 నాటికిపనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించగలిగితే చాలా వరకూ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే. ముఖ్యంగా రైతులు ప్రయోజనం పొంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడే అవకాశముందని అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థల యాజమాన్యాలకు కూడా హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయడమే కాకుండా రైతులకు సాగు నీరు అందించడంతో పాటుగా కొన్ని ప్రాంతాలకు తాగు నీటి సౌకర్యం కూడా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అధికారుల వెంట పడుతున్నారు.

**భారీ వర్షాలు, వరదలకు...**

కానీ భారీ వర్షాలకు రెండు పనులకు ఆటంకంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతిలో ఇంకా వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ముమ్మరంగా వినియోగిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ పోటెత్తుతున్న వరద పనులకు ఆటంకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యానికి పోలవరం, అమరావతి పనులు పూర్తవుతాయా? లేదా? అన్న సందేహం కొంత అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుంది. జమిలి ఎన్నికలు వస్తే ముందుగానే ఎన్నికలు వస్తే ఇక పనులు అసంపూర్తిగా నిలిచిపోతాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అందుకే చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఈ ఫార్ములా అనుకూలంగా పనిచేస్తుందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

# ఈ కాలుష్యం చాలా డేంజర్.. సంతాన లోపం, కిడ్నీ సమస్యలు.. ప్రమాదాలెన్నో





కాలుష్యం.. ప్రపంచమంతటినీ వణికిస్తున్న భూతమిది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ కాలుష్యం పెరిగిపోతూనే ఉంది. మానవ మనుగడపై ప్రభావం చూపుతూనే ఉంది. గుండె సంబంధిత జబ్బులతో సంభవిస్తున్న మరణాల్లో 75 శాతం, ఊపిరితిత్తుల వ్యాధులతో జరుగుతున్న మరణాల్లో 25 శాతం కేవలం గాలి కాలుష్యం కారణంగానేనని ఇప్పటికే పరిశోధకులు నిర్ధారించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాలతో కూడిన ఆసియా ఖండం ప్రాంతంలో కాలుష్యం కారణంగా మరణాలు మరింత ఎక్కువని గుర్తించారు. అంతేకాదు కాలుష్యం కారణంగా వంధ్యత్వం, ఎముకలు గుల్లబారిపోవడం వంటి శారీరక సమస్యలతోపాటు మానసిక సమస్యలూ తలెత్తుతాయని తాజాగా పలు పరిశోధనల్లో తేల్చారు. మరి ఈ ప్రమాదాలు, వాటిని నివారించే మార్గాలు తెలుసుకుందాం..

**వంటగది నుంచి వాహనాల పొగ దాకా..**

వాయు కాలుష్యం నేడు ప్రపంచాన్ని వణికిస్తున్న అతి పెద్ద సమస్య. మనకుకనిపించే కాలుష్యం పొగ గొట్టాల నుంచి, శిలాజ ఇంధనాల దహనం నుంచి, వాహనాలు తదితర వాటి నుంచి ఎక్కువగా వెలువడుతోంది. వీటి వల్ల అతి ప్రమాదకరమైన గోధుమ రంగు పొగ మంచు (బ్రౌన్ హెజ్) వాతావరణంలో ఏర్పడుతోంది. ఇది మనిషిఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనదని అమెరికన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

శిలాజ ఇంధనాలు అంటే పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటి వాటిని మండించినప్పుడు అతి సూక్ష్మమైన కణాలు (అల్ట్రా ఫైన్ పార్టికల్స్) వెలువడుతాయి.

వీటి నుంచే కాకుండా గ్యాస్ ఆధారిత వాహనాల నుంచి వచ్చే పొగ, గడ్డిని కోసే యంత్రాలు (లాన్ మూవర్స్), కట్టెలను కాల్చడం, ఎండిపోయిన ఆకులను కాల్చలడం, స్మోకింగ్ ద్వారా కూడా అల్ట్రాఫైన్ పార్టికల్స్ గాలిలో కలుస్తున్నాయి.

ఇవి ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనవి.

అంతేకాకుండా వంట గదిలో చికెన్, మటన్ వంటకాలు చేసేటప్పుడు కూడా ఈ కణాలు వెలువడుతున్నాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

ఇవి వేగంగా గాలిలో కలిసిపోతాయని, తర్వాత ఒకదానికొకటి కలసి పెద్ద కణాలుగా మార్పు చెందుతాయని గుర్తించారు. ఈ అల్ట్రాఫైన్ పార్టికల్స్ రహదారుల పక్కన ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.



**సంతాన సామర్థ్యం తగ్గిపోవడం**

గాలిలో అత్యధిక కాలుష్యం కారణంగా పురుషుల్లో వంధ్యత్య సమస్య తలెత్తుతోందని తైవాన్ కు చెందిన పరిశోధకులు తేల్చారు. కాలుష్యం వల్ల పురుషుల్లో వీర్య కణాల నాణ్యత తగ్గిపోతోందని గుర్తించారు. 15 నుంచి 49 ఏళ్ల మధ్య వయసున్న దాదాపు 6,500 మంది పురుషుల్లో వీర్య కణాల ఉత్పత్తి, వాటి పరిస్థితి, క్రియాశీలత తదితర అంశాలపై మూడు నెలల పాటు అధ్యయనం చేశారు. ఈ ఫలితాలను రెండేళ్ల సమయానికి అన్వయించి.. అంచనాలను రూపొందించారు.

గాలిలో చేరే పర్టిక్యులేట్ మేటర్ (%పీఎం%) అత్యధిక స్థాయిల్లో పీల్చడం వల్ల వీర్య కణాల ఆకారం, పరిమాణం అసాధారణంగా మారిపోయినట్లు పరిశోధకులు గుర్తించారు. (పర్టిక్యులేట్ మేటర్ అంటే గాలిలో చేరే అతి సూక్ష్మ రసాయన కణాలు, దుమ్ము, ధూళి కణాలు).

అయితే వారిలో వీర్య కణాల సంఖ్య మాత్రం తగిన సంఖ్యలోనే ఉన్నట్లు నిర్ధారించారు. కానీ వాటి సామర్థ్యం లోపించడం కారణంగా.. ఈ వీర్య కణాలు గర్భధారణ కోసం పనికిరానివిగా మారిపోతున్నాయని తేల్చారు.

**ఎముకలు గుల్లబారి విరిగిపోవడం**

ఆస్టియో పోరోసిస్.. అంటే ఎముకల కణాల్లో సాంద్రత తగ్గి గుల్లబారిపోయే సమస్య. దీనివల్ల ఎముకల్లో పటుత్వం తగ్గిపోయి చిన్న దెబ్బ తగిలినా విరుగుతాయి. సాధారణంగా వయసు మీద పడిన కొద్దీ ఎముకల్లో పటుత్వం తగ్గుతూ ఆస్టియో పోరోసిస్ సమస్య తలెత్తుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా ఆస్టియో పోరోసిస్ కారణంగా సుమారు 89 లక్షల మంది ఎముకలు విరిగే సమస్య (కాళ్లు, చేతులు, ఇతర భాగాల్లో ఎముకలు విరగడం) బారిన పడుతున్నట్లు ప్రపంచ ఆస్టియోపోరోసిస్ ఫౌండేషన్ లెక్కతేల్చింది. అయితే గాలి కాలుష్యం ఈ ఆస్టియోపోరోసిస్ సమస్య మరింతగా పెరగడానికి కారణమవుతోందని అమెరికన్ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. గాలి కాలుష్యానికి గురైనప్పుడు శరీరంలో పారా థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతోందని, ఇది ఆస్టియో పోరోసిస్ కు దారి తీస్తోందని గుర్తించారు. ది లాన్సెట్: ప్లానెటరీ హెల్త్ జర్నల్ లో వారి అధ్యయన నివేదిక ప్రచురితమైంది.

**అమెరికన్ శాస్త్రవేత్తలు రెండు దశల్లో ఈ అధ్యయనం చేశారు.**

తొలి దశలో కాలుష్యం ఎక్కువగా ఉండే ఒక ప్రాంతాన్ని, కాలుష్యం అతి తక్కువగా ఉండే మరో ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ఈ ప్రాంతాల్లో 65 ఏళ్లు పైబడిన 92 లక్షల మందికి సంబంధించిన వైద్య రికార్డులను పరిశీలించారు. 2003 నుంచి 2010 వరకు ఏడేళ్లకు సంబంధించిన డేటాను సేకరించి విశ్లేషించారు. ఏయే ప్రాంతంలో ఏ సమయంలో ఎంత మంది ఎముకలు విరిగిన సమస్యతో బాధపడింది లెక్కించారు. ఆయా సమయాల్లో ఏ ప్రాంతంలో ఎంత గాలి కాలుష్యం నమోదైంది పోల్చి చూశారు. మొత్తంగా కాలుష్యం స్థాయి అధికంగా నమోదైన ప్రాంతాలకు చెందినవారిలో ఆస్టియోపోరోసిస్ సమస్య ఎక్కువగా ఉందని, ఎముకలు విరిగే సమస్య కూడా ఎక్కువగా ఉందని గుర్తించారు.

ఇక శాస్త్రవేత్తలు రెండో దశలో వాహనాల కాలుష్యం అత్యధికంగా ఉండే ఓ పట్టణ ప్రాంతాన్ని ఎంచుకుని పరిశోధన చేశారు. 35 ఏళ్ల నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న 692 మంది పురుషులకు సంబంధించి.. కొన్నేళ్ల వైద్య రికార్డులను పరిశీలించారు. కాలుష్యం తక్కువగా ఉండే ప్రాంతాల వారితో పోల్చితే.. కాలుష్యం అధికంగా ఉన్న ఈ పట్టణ ప్రాంతాల వారిలో పారా థైరాయిడ్ హార్మోన్ స్థాయి తక్కువగా ఉందని, ఆస్టియో పోరోసిస్ సమస్య అధికంగా ఉందని గుర్తించారు. శరీరంలో ఎముకల నిర్మాణం, ఎముకలు పటిష్టంగా ఉండడం కోసం పారాథైరాయిడ్ హార్మోన్ కీలకంగా పనిచేస్తుంది. ఇది తక్కువగా ఉండడం కారణంగా ఎముకలు గుల్లబారుతాయి.

**పక్షవాతం ముప్పు కూడా..**

గాలి కాలుష్యం కారణంగా పక్షవాతం వచ్చే ముప్పు కూడా పెరుగుతోందని అమెరికన్ శాస్త్రవేత్తలు ఇటీవలి ఓ అధ్యయనంలో తేల్చారు. పక్షవాతం, దాని సంబంధిత సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది మరణిస్తున్నట్లు అంచనా. దీని బారినపడి ఎంతో మంది శారీరక వైకల్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు పక్షవాతానికి, కాలుష్యానికి మధ్య సంబంధంపై పరిశోధన చేశారు. ప్రపంచవ్యాప్తంగా 28 దేశాలకు చెందిన 62 లక్షల మంది పక్షవాతం బాధితులపై జరిగిన 94 అధ్యయనాలను ఒక చోట క్రోడీకరించి పరిశీలించారు. 1948 నుంచి 2014 మధ్య సుదీర్ఘంగా జరిగిన ఆ అధ్యయనాల ఆధారంగా.. పక్షవాతం సమస్యలకు, గాలిలో హానికర రసాయనాలు, పర్టిక్యులేట్ మేటర్ స్థాయిలకు మధ్య సంబంధమున్నట్లు గుర్తించారు.

విపరీతంగా గాలి కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో చిన్న వయసులోనే పక్షవాతం బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో నిర్ధారించారు.

ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని.. ఇతర సమస్యలతో పాటు గాలి కాలుష్యం కూడా తోడై బ్రెయిన్ స్ట్రోక్ వంటివాటికి కారణమవుతోందని వారు చెబుతున్నారు.

**కిడ్నీల పనితీరుకు దెబ్బ**

విపరీతంగా గాలి కాలుష్యానికి లోనవుతున్న వారిలో మూత్రపిండ (కిడ్నీ) సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు అమెరికన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ శాస్త్రవేత్తలు గుర్తించారు. గాలిలోని కలుషితాలు ఊపిరితిత్తుల ద్వారా రక్తంలోకి చేరుతున్నాయని, ఆ కలుషితాలను తొలగించే క్రమంలో కిడ్నీలు దెబ్బతింటున్నాయని తేల్చారు. వారు ఈ అంశంపై చాలా పెద్ద పరిశోధనే చేశారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన శాటిలైట్ల ద్వారా పలు ప్రాంతాల్లో గాలి కాలుష్యం స్థాయిలను లెక్కించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నివసించే సుమారు 20 లక్షల మందికి సంబంధించిన వైద్య రికార్డులను విశ్లేషించారు.

గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కిడ్నీ సంబంధిత సమస్యలు ఏటేటా బాగా పెరిగిపోతున్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

అత్యధిక కాలుష్యం స్థాయిలే కాదు.. కొంచెం కాలుష్యంతోనూ కిడ్నీల పనితీరుపై ప్రభావం పడుతుందని.. కాలుష్యం స్థాయిని బట్టి సమస్యల తీవ్రత ఉంటుందని అమెరికాకు చెందిన సెయింట్ లూయిస్ హెల్త్ కేర్ సిస్టమ్ డైరెక్టర్ జియాద్ అల్లీ పేర్కొన్నారు.

**కాలుష్యంతో అధిక రక్తపోటు ముప్పు...**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కమ్ముకుంటున్న సమస్యల్లో అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఒకటి. కాలుష్యం కారణంగా కూడా ఈ సమస్య మరింతగా ఉధృతమవుతున్నట్లు యురోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇందుకోసం స్పెయిన్, జర్మనీ, డెన్మార్క్, స్వీడన్, నార్వే తదితర దేశాలకు చెందిన 41 వేల మందిపై 2008 నుంచి 2015 వరకు పరిశోధన చేశారు. సర్వే కోసం ఎంచుకున్న సమయంలో వారెవరికీ కూడా అధిక రక్తపోటు సమస్య లేదు. అనంతరకాలంలో 15 శాతం మందికి ఈ సమస్య తలెత్తింది.

అధ్యయనం చేసిన వారిలో అధిక రక్తపోటు సమస్య తలెత్తిన వారి వివరాలను పరిశీలించగా.. వారంతా గాలి కాలుష్యం అధికంగా ఉండే ప్రాంతాల్లోనే నివసిస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

గాలిలో రసాయన కలుషితాలు, పర్టిక్యులేట్ మేటర్ ఊపిరితిత్తుల ద్వారా శరీరంలో చేరి ఆరోగ్య సమస్యలను తలెత్తుతున్నాయని, అధిక రక్తపోటు సమస్యకు దారి తీస్తోందని పరిశోధనకు నేతృత్వం వహించిన జర్మనీ హెన్రిచ్ హేయిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బార్బరా హాఫ్ మన్ వెల్లడించారు.

**గర్భస్త శిశువుల ఎదుగుదలపై ప్రభావం**

గాలిలో ఉండే హానికరమైన, విషపూరిత రసాయనాలు గర్భస్థ శిశువుల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అమెరికన్ పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భం తొలి దశలో అంటే ఒకటో నెల నుంచి మూడో నెల వరకు ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ జేసన్ బ్లమ్ నేతృత్వంలోని బృందం దీనిపై పరిశోధన చేసింది. అమెరికాలోని పలు ప్రాంతాల్లో చిన్నారులకు జన్మనిచ్చిన మహిళల వైద్య రికార్డులను, ఆయా ప్రాంతాల్లో కాలుష్యం స్థాయిలను వారు విశ్లేషించారు. దీంతోపాటు ప్రయోగశాలలోనూ గర్భస్థ ఎలుకలపై పరిశోధన చేశారు.

కాలుష్యం కారణంగా గర్భంలో పిండం ఎదుగుదల దెబ్బతింటుందని, నెలలు నిండకముందే కాన్పు జరుగుతుందని పరిశోధనలో తేలినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా గర్భం తొలిదశలో అంటే తొలి మూడు నాలుగు నెలల పాటు తీవ్ర స్థాయిలో కాలుష్యానికి గురైతే.. బిడ్డ చాలా తక్కువ బరువుతో జన్మిస్తున్నట్లుగా వెల్లడైంది.

**కలుషితాలతో మానసిక సమస్యలు**

కలుషితమైన గాలి కారణంగా శారీరక సమస్యలే కాదు.. మానసిక సమస్యలూ తలెత్తుతున్నట్లు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ పరిశోధకులు తేల్చారు. దీనిపై అమెరికాలోని పలు ప్రాంతాల్లో గాలి కాలుష్యం డేటాను సేకరించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం రికార్డులతో సరిపోల్చి విశ్లేషించారు. కాలుష్యం తక్కువగా ఉన్న ప్రాంతాలతో పోలిస్తే.. ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని వారు 17 శాతం ఎక్కువగా మానసిక సమస్యలు, ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.

ఇక పురుషులతో పోలిస్తే.. మహిళలపై గాలి కాలుష్యం ఎక్కువ ప్రభావం చూపుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. వీరు ఏకంగా 39 శాతం మంది మానసిక ఒత్తిళ్లతో బాధపడుతున్నట్లు తేల్చారు.

గాలిలోని కలుషితాలు.. మనలో ఒత్తిడిని పెంచే హార్మోన్లు ఎక్కువగా విడుదలవడానికి కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికితోడు కలుషితమైన గాలి కారణంగా వచ్చే శ్వాస సమస్యలు, చర్మ సమస్యలు వంటివి కూడా ఒత్తిడిని పెంచుతున్నాయని పేర్కొంటున్నారు.

**అన్నీ కలసి గుండె జబ్బులు**

గాలిలో కలుస్తున్న వాహనాల పొగ, ఫాక్టరీలు, ఇతర కలుషితాల కారణంగా గుండె పోటు, కవాటాలు, రక్తనాళాలు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ హెచ్చరిస్తోంది. ఆల్కాహాల్, కాఫీ వంటి వాటి అతి వినియోగం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎంతగా ఉందో.. గాలి కాలుష్యం కారణంగా అంతే ప్రమాదం ఉందని స్పష్టం చేస్తోంది. ఇందుకోసం అమెరికన్ హార్ట్ అసోసియేషన్ శాస్త్రవేత్తలు 1960 నుంచి 2010 మధ్య జరిగిన 36 అధ్యయనాల ఫలితాలను క్రోడీకరించి పరిశీలించారు.

మొత్తంగా సంభవిస్తున్న గుండెపోటు ఘటనల్లో 5 నుంచి 7 శాతం వరకు గాలి కాలుష్యమే కారణమని వెల్లడైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా ఇతర జబ్బులతో బాధపడుతున్నవారు గాలి కాలుష్యానికి లోనైతే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

# ఆ మూడు రిలీజ్లకు అదే మాట!



ఇటీవలే పాన్ ఇండియాలో రిలీజ్ అయిన %-%మహావతార్ నరసింహ%-% మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. రిలీజ్ అయి పది రోజులు గడిచినా ఇప్పటికీ థియేటర్లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇప్పటికే చిత్రం వంద కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయింది. మహాభారతం, భాగవతం కాన్సెప్ట్ ఆధారంగా యానిమేషన్ పాత్రలతో ప్రేక్షకులకు కనెక్ట్ చేయడంలో మేకర్స్ వంద శాతం సక్సెస్ అయ్యారు. సాధారణంగా ఇలాంటి కాన్సెప్ట్ ని యానిమేషన్ గా రూపొందించి రిలీజ్ చేయడం అన్నది పెద్ద సాహసమే.

**బోర్ కొట్టని కంటెంట్**

ఎందుకంటే ఇలాంటి చిత్రాలకు ఆదరణ తక్కువగా ఉంటంది. చిన్న పిల్లలే ఇలాంటి చిత్రాలకు కనెక్ట్ అవుతారు ? అన్న మాటను మహావతార్ నరసింహ బ్రేక్ చేసింది. కంటెంట్ ఉంటే ? కటౌట్ తో పనిలేదు అన్నట్లు అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ చిత్రం కనెక్ట్ అయింది. హిందు ధర్మం కాన్సెప్ట్ ను ఎంతో తెలివిగా కనెక్ట్ చేసారు. తీసుకున్న పాత్రల్లో గొప్ప ఎమోషన్ పండించడంతోనే ఇది సాధ్యమైంది. రెండు న్నర గంటల పాటు ఎలాంటి బోర్ పీల్ అవ్వకుండా కథాంశాన్ని ఎంతో ఎంగేజింగ్ గా చెప్పారు.

**ఆ సినిమాపైనా అదే అంచనా**

తెలుగు ప్రేక్షకుల నోట ఇప్పుడు మహావతార్ మాటే వినిపిస్తుంది. సనాతన ధర్మం పరిరక్షణ కొరకై అంటూ జనాలంతా మాట్లాడుకుంటున్నారు. మరి ఇదే మాట అప్ కమింగ్ రిలీజ్ విషయంలోనూ బలంగా విని పించే అవకాశం ఉంది. ఇంతకీ ఏంటా సినిమాలంటే? వివరాల్లోకి వెళ్లాల్సిందే. నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను - అఖండ - కు సీక్వెల్గా - అఖండ 2%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కూడా హిందు ధర్మం శివుడి కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. శివుడి పాత్ర స్పూర్తితోనే బోయపాటి బాలయ్య పాత్రను తనదైన ట్రీట్ మెంట్ తో తీర్చి దిద్దుతున్నాడు.

**ఉత్తరాదిన బాలయ్య మార్క్**

ప్రత్యేకించి ఈ సినిమాపై ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ అంచనాలున్నాయి. %-%అఖండ%-%తోనే బాలయ్య నార్త్ కి కనెక్ట్ అయిపోయారు. ఈ నేపథ్యంలో అక్కడ అంచనాలను దృష్టిలో పెట్టుకుని పాత్రను ఆద్యంతం ఆసక్తికరంగా మలుస్తున్నారు. మరోవైపు కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న %-%కాంతార 2%-%పైనా అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. హిందు దేవతల కాన్సెప్ట్ ఆధారంగానే తెర కెక్కుతోంది. దైవ నృత్యం - భూత కోలం , స్థానిక దేవతల గురించిన కాన్సెప్ట్ ఇది. వాటికి సంబంధించి వివిధ ఆహార్యాల్లో రిషబ్ శెట్టి కనిపించనున్నాడు. దీంతో ఆ పాత్రలు ఎలా ఉంటాయి? అన్న దానిపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

**తెలిసిన రామాయణం చెప్పేదెలా!**

అలాగే బాలీవుడ్ లో నితిష్ తివారీ ప్రతిష్టాత్మకంగా %-%రామాయణ్%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. రామా యణం అంటే ప్రజలందరికీ తెలిసిన కథ. దీంతో ఆ కథను నితీష్ ఎలా ఎగ్జిక్యూట్ చేస్తున్నాడు? రామా యణంలో పాత్రలను ఎలా ఆవిష్కరించబోతున్నారు? అన్నదే హాట్ టాపిక్. ఈ జనరేషన్ యువతకు రామాయణాన్ని ఎలా కనెక్ట్ చేస్తారు? అన్నది మరో ఇంట్రెస్టింగ్ అంశం. అలా ఈ మూడు చిత్రాలు హిందు ధ ర్మం తో ముడిపడిన చిత్రాలగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో జనాలు వాటి గురిం చి చర్చించడం ఎక్కువైంది. ఈ మూడు చిత్రాలు 2025-26 లో రిలీజ్ కానున్నాయి.

## రవితేజ సినిమాలో ఆశికా రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు



## నిధి అగర్వాల్ యొక్క చీర శైలి కొత్త జాతి ఫ్యాషన్ లక్ష్యాలను నిర్దేశిస్తుంది



# హీరోల విషయంలో వర్మ లాజిక్ కరెక్టేనా?



సినిమా హిట్టైనా? ఫ్లాప్ అయినా? కథ నచ్చితేనే ఏ హీరో అయినా సినిమా చేస్తాడు. అంతకు ముందు అదే కథ రాసిన రచయిత-దర్శకులకు నచ్చితేనే ఆ కథ హీరో వరకూ వెళ్తుంది. హీరోల సూచనల మేరకు మా ర్పులు చేర్పులు చేసి పట్టా లెక్కిస్తారు. రిలీజ్ అనంతరం ఆ కథ హిట్ అయినా? ఫ్లాప్ అయినా? అంద రూ భాగస్వాములే. ఫ్లాప్ ని కొంత మంది హీరోలు స్వాగతిస్తారు. మరికొంత మంది స్వీకరించలేరు. ఇది వారి వ్యక్తిగత అభిప్రాయానికే వదిలేయాల్సిన అంశం.

**స్టోరీ విన్నట్లు నటిస్తారు:**

అసలింతకీ స్టోరీ సెలక్షన్ లో హీరోలు ఎలాంటి అంశాలు ప్రామాణికంగా తీసుకుంటారు? దర్శక, రచయితల్ని మించి ఎనాలసిస్ చేసే సామర్థ్యం ఉంటుందా? అన్న రెండు ప్రశ్నలకు సంచలనాల రాంగోపాల్ వర్మ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. చాలా మంది హీరోలు పరిచయ సన్నివేశాలకే ప్రాధాన్యత ఇస్తారని పూర్తి స్టోరీని పట్టించుకోరన్నారు. కొంత మంది హీరోలైతే ఎలివేషన్లకు ప్రాధాన్యత ఇచ్చి అసలు పాయింట్ ను వదిలేస్తారన్నారు. చాలా మంది హీరోలు స్టోరీలు విన్నట్లు నటిస్తారన్నారు.

**అమితాబ్ కూడా యాక్టింగే:**

విషయం ఏంటంటే? వాళ్లలో చాలా మందికి డైరెక్టర్ చెబుతున్నాడో కూడా తలకి ఎక్కదు. కథ వినే ఆసక్తి కూడా వాళ్లలో ఉండదన్నారు. అమితాబ్ సహా చాలామంది స్టార్లతో పనిచేసిన క్రమంలో వాళ్లలో దగ్గరగా గమనించిన అంశంగా పేర్కొన్నారు. - సర్కార్ - కథ అమితాబ్ కు పంపిస్తే? అతడు పూర్తిగా చదవలేదన్నారు. అది వర్మకు ఎలా తెలిసిదంటే తాను రాసిన కథలో తనకే కొన్ని సందేహాలు ఉండటంతో? వాటిని అమితాబ్ వద్ద రెయిజ్ చేయగా రాము నీ నుంచి ఇలాంటి ఆశించలేదన్నట్లు వర్మ తెలిపారు.

**పూరి బెస్ట్ స్టోరీ టెల్లర్:**

అవన్నీ తనకు తెలియదున్నట్లు స్పందించారన్నారు. స్టోరీలో ఒక పాయింట్ కో, క్యారెక్టర్ కో, నాలుగైదు డైలాగులకో? కనెక్ట్ అవుతుంటారు హీరోలంతా అన్నారు. అంతకు ముందు ఆ డైరెక్టర్ పై హీరోకు ఓ రక మైన అభిప్రాయం , నమ్మకం ఉంటాయి. ఆ ధైర్యంతో ముందుకెళ్లిపోతుంటారన్నారు. మొత్తం కథ విని నిర్ణయం తీసుకునే నటుడినైతే ఇంత వరకూ ఎక్కడా చూడలేదున్నారు. బాలీవుడ్ లో కూడా అలాంటి స్టార్లు ఎవరూ లేరన్నారు వర్మ. తన వరకూ బెస్ట్ స్టోరీ టెల్లర్ ఎవరంటే పూరి జగన్నాథ్ పేరు చెప్పారు.